సింగ సముద్రం చెరువు నింపాలి

- మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు

ఎల్లారెడ్డిపేటలో ప్రెస్ మీట్‌లో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు

ఎల్లారెడ్డిపేట, మార్చి 13: గతంలో అధికారులు చెప్పిన మాట ప్రకారం సింగసముద్రం చెరువు నింపి పంట పొలాలు కాపాడాలని మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరితో కలిసి మాట్లాడారు. మల్కపేట కాల్వనీళ్లు రాక రైతులు ఇబ్బందులు పడుతుంటే మొక్కుబడిగా కాల్వలోకి నీళ్లు వదిలి గంగాహారతి పేరిట పూలు, పండ్లు చల్లి సింగసముద్రం నింపుతామని ప్రగల్భాలు పలికిన నాయకులు ఎక్కడ పోయారని విమర్శించారు. నీళ్లల్లో పూలు వేసిన రెండు రోజులకే నీళ్లు ఆపేయడంతో కేటీఆర్ అల్టిమేటంతో కదిలిన యంత్రాంగం సైతం తిమ్మాపూర్ మైసమ్మ చెరువు, సింగసముద్రం నింపుతామని ప్రకటించి ప్రస్తుతం కాల్వలో సైతం రెండు రోజులకోమారు నీళ్లు వదులుతున్నారని గుర్తు చేశారు. దీంతో మైసమ్మ చెరువుపై ఆధారపడ్డ రైతులు సాగునీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఎండిన పంటకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్ మాట్లాడుతూ, రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని బజారు భాష మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి నాయకులు అఫ్సరున్నీసా, ఎన్గందుల అనసూయ, ఎడ్ల సందీప్, వర్ద సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

చెరువులు నింపే పరిస్థితి లేదు

- డీఈ శ్రీనివాస్

రాజన్నపేటలో రైతులతో మాట్లాడుతున్న డీఈ శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట, మార్చి 13: మిడ్‌మానేర్‌లో నీటి నిల్వ తక్కువ ఉన్నందున మల్కపేట రిజర్వాయర్‌లో పంపింగ్ సాధ్యం కాకపోవడంతో చెరువులు నింపే పరిస్థితి లేదని, కాల్వ పరివాహక రైతులు కాల్వ నీటిని పొదుపుగా వాడుకోవాలని 9వ ప్యాకేజీ డీఈ శ్రీనివాస్ కాల్వ పరివాహక రైతులకు సూచించారు. గురువారం రాజన్నపేట కాల్వ బ్రిడ్జి వద్ద రైతులతో సమావేశమై వారు మాట్లాడారు. కాల్వలోకి రెండ్రోజులకు ఒకసారి వదిలిపెడతామని వాటిని మోటర్ల ద్వారా పొలాలకు పెట్టుకోవాలని అన్నారు. ఎలాంటి ఎయిర్‌పైపులు, డీజిల్ పైపులు పెట్టి నీటిని వృథా చేయవద్దని దీంతో ఎగువనున్న పంట పొలాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని సూచించారు. కరెంటు ఉన్నంతసేపే మోటర్లతో మాత్రమే నీటిని పెట్టుకోవాలన్నారు. గతంలో అధికారులు సింగసముద్రం, మైసమ్మ చెరువు, కొత్త చెరువు నింపుతామని చెప్పినప్పటికీ పరిస్థితి మారడంతో అధికారులు కాల్వలోకి మాత్రమే నీళ్లు వదులుతామని గురువారం తేల్చి చెప్పడంతో చెరువు కింద సాగులో ఉన్న రైతులు ఆవేదన చెందుతున్నారు. చెరువుల్లోకి నీరు చేరితే భూగర్భజలాలు పెరిగి బోరుబావుల్లో నీరు చేరితే తమ పంటలు బతుకుతాయేమో అని ఆశతో ఎదురు చూసిన బాకుర్‌పల్లి, తిమ్మాపూర్ రైతులకు నిరాశ ఎదురైంది.

కేక్‌లు కట్‌చేసి.. పటాకులు కాల్చి

- ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ముస్తాబాద్ : బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట : కేక్ కట్ చేసి తినిపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల రూరల్, మార్చి 13: జిల్లాలో పలుచోట్ల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తంగళ్లపల్లి మండల కేంద్రం, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాలలో కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చిన్న బోనాలలో పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులతో కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్సీ కవిత నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మండలాధ్యక్షుడు రాజన్న ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ అధ్యక్షుడు వొజ్జల అగ్గి రాములు, మాజీ ఎంపీపీ పడిగెల మానస, మాజీ ఏఎంసీ చైర్మన్ పూసపల్లి సరస్వతి, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, పడిగెల రాజు, వలకొండ వేణుగోపాల్‌రావు, కందుకూరి రామాగౌడ్, బండారి శ్యాం, రాములు, తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట, మార్చి 13: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్‌చేసి సంబురాలు జరిపారు. తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు వర్ద సతీశ్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన ప్పటికీ ప్రజల పక్షాన పోరాడుతున్న తీరును కొనియాడారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అందె సుభాశ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్, మార్చి 13 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు మెంగని స్వర్ణ, మెంగని బాల్ లక్ష్మి, కుర్ర సావిత్రి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సర్వర్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి, మాజీ సర్పంచులు నర్సయ్య, రవీందర్ నాయకులున్నారు.

ఫ్రస్టేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి !

- కేసీఆర్‌పై వ్యాఖ్యలు సిగ్గుచేటు
- బీఆర్ఎస్‌వై జిల్లా నేత చిరంజీవి

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వై జిల్లా నేత చిరంజీవి

సిరిసిల్ల రూరల్, మార్చి 13: అసెంబ్లీకి కేసీఆర్ రాగానే, ఫ్రస్టేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై నోరు పారేసుకుంటున్నాడని బీఆర్ఎస్‌వై జిల్లానేత సిలివేరి చిరంజీవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమం ఏదైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుంటున్నారన్నారు. లెక్చరర్లకు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చే ప్రోగ్రాంలో సీఎం చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఖండిస్తున్నదన్నారు. రానున్న కాలంలో తెలంగాణ ప్రజలు మీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రోజులు వస్తాయన్నారు. ఒక్కసారి కేసీఆర్ అసెంబ్లీకి వస్తేనే గజగజ వణకుతున్నారన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. ఇక్కడ బీ ఆర్ఎస్ సీనియర్ నాయకుడు టౌన్ అధ్యక్షుడు బండి జగన్, అనిల్ గౌడ్, నవీన్ రెడ్డి, కనకరాజు, శివ ఉమాశంకర్, వి జయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఎస్పీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి, తదితరులు

సిరిసిల్ల టౌన్, మార్చి 13: జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్ బాబాసాహెబ్‌గిటెను గురువారం బీఆర్ఎస్ నాయకులు జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సిరిసిల్ల అర్బన్ బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, అన్నారం శ్రీనివాస్, సత్తార్, తదితర నాయకులున్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కనగర్తిలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కోనరావుపేట, మార్చి 13: పదిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు వినోద్‌కుమార్, మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి అన్నారు. మండలంలోని కనగర్తి గ్రామంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యానికి అనుగుణంగా చదువుతూ మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు వేదికపై చేసిన నృత్యాలు అలరించాయి. ఇక్కడ సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, సీపీఎం జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

ఉపాధ్యాయురాలు సునీతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బోయినపల్లి,(వేములవాడ) మార్చి 13: మూతబడిన పాఠశాలను గ్రామంలో తిరిగి విద్యార్థులను చైతన్యవంతం చేసి పాఠశాలను బతికించిన ఉపాధ్యాయురాలు ఎన్ సునీత బదిలీ కాగా గురువారం ఘనంగా వీడ్కోలు తెలిపారు. తడగొండ ఎంపీపీ పాఠశాలకు సునీత 2018లో బదిలీ అయిన ప్పటికీ విద్యార్థులు లేకపోవడం డిప్యూటేషన్ వేశారు. అక్కడ విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ పొందడంతో తిరిగి మళ్లీ ఆ పాఠశాలకు బాధ్యతలు అప్పగించడంతో 2021లో పాఠశాల తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నాలు ప్రారంభించి 31మంది విద్యార్థులతో పాఠశాలను పునః ప్రారంభించారు. సొంత ఖర్చులతో విద్యా వలంటీర్లు కూడా ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు బోధన అందిస్తూ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడారని ఉపాధ్యాయులు, గ్రామస్తులు పేర్కొన్నారు. సదరు ఉపాధ్యాయురాలు సునీతకు వీణవంక మండలం ఘన్ముాకకు బదిలీ కాగా ఘనంగా సన్మానించి సత్కరించినట్లు తెలిపారు. ఇక్కడ పాఠశాల హెచ్ఎం సునీత, రాష్ట్రీయ పండిత్ పరిషత్ మండలాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు, ఉపాధ్యాయులున్నారు.

విద్యా రంగానికి నిధులు కేటాయించాలి

లెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కలెక్టరేట్, మార్చి 13 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిలా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కల్యాణ్ మాట్లాడుతూ విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయిస్తు విద్యా శాఖకు మంత్రిని త్వరగా నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు జూలపల్లి మనోజ్, కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, రాహుల్, శ్రీధర్, సాయి కుమార్, మధు, తదితరులున్నారు.

కోనరావుపేట, మార్చి 13: మండల కేంద్రంలో ఏబీవీపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు పూజ్యం కార్తీక్ మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం విద్యకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మండల కన్వీనర్ ఇట్టిరెడ్డి గణేశ్, చరణ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు నాయకుడికి పరామర్శ

కేడీసీసీబీ డైరెక్టర్ కిషన్‌రావును పరామర్శిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మనోహర్ రెడ్డి

చందుర్తి, మార్చి 13: లింగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ నాయకుడు శేఖర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా ఆయనను పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఏనుగుల శ్రీనివాస్, దప్పుల అశోక్, మాజీ సర్పంచ్ చిలుక అంజి బాబు, లక్ష్మణ్ రావు, గ్రామాధ్యక్షుడు ఆకుల ఎల్లయ్య తదితరులున్నారు

రాజన్నను దర్శించుకున్న ఎస్పీ

వేములవాడ రాజన్న సన్నిధిలో పూజలు చేస్తున్న ఎస్పీ

వేములవాడ, మార్చి 13: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఎస్పీ మహేశ్ బీ గిటే గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అద్దాల మండపంలో ఎస్పీ, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట రాజన్న ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ, ప్రొటోకాల్ విభాగం పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు రమేశ్, రాజు ఉన్నారు. అలాగే, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రముఖ హింది సినీనటి అన్నపూర్ణ విటల్ బైరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టరేట్, మార్చి 13 : గ్రామాల్లో పంచాయతీల విధులు పకడ్బందీగా నిర్వహించాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆస్తి పన్నులను వంద శాతం వసూలు చేయాలన్నారు. ట్రేడ్ లైసెన్స్‌లను సకాలంలో రెన్యూవల్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మార్చి 31లోపు అన్ని పన్నులు, ఎల్ఆర్ఎస్ తప్పకుండా వసూలు చేయాలని తెలిపారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీపీవో షర్ఫుద్దీన్, డీఎల్పీవో నరేశ్, డీటీ సీపీవో అన్సర్, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో హోలీ జరుపుకోవాలి

రాజన్న సిరిసిల్ల, మార్చి 13 (నమస్తే తెలంగాణ) : ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని ఎస్పీ మహేశ్ బాబాసాహెబ్ గిటే సూచించారు. రోడ్లపై గుమిగూడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినా, పరిచయం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లిగొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల శారు. వేడుకలను పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, డ్రంకెడ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్నానాల కోసం చెరువుల్లో, వాగుల్లోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

మార్కెట్ పాలకవర్గం సాధారణ సమావేశం

వేములవాడ రూరల్, మార్చి 13 : వేములవాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రొండి రాజు ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాకేశ్‌తోపాటు ఏడీఏ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్ పాల్గొన్నారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ స్థలాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, తహసీల్దార్ సుజాత పరిశీలించారు. మర్రిపల్లిలో నూతనంగా చేపట్టనున్న వ్యవసాయ మార్కెట్ స్థలం హద్దులను పరిశీలించారు. మర్రిపల్లి శివారులో ఉన్న ప్రభుత్వభూమి దాదాపు 15 ఎకరాలను గత ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించింది. ప్రస్తుత పాలకవర్గం మార్కెట్ కమిటీ స్థలాన్ని అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి మార్కెట్‌ను అప్పగించనున్నట్లు తెలిసింది. ఇక్కడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్‌తోపాటు మార్కెట్ అధికారులున్నారు.

జీపీ కార్మిక సంఘం కార్యవర్గం

వీర్నపల్లి, మార్చి 13: గ్రామ పంచాయితీ కార్మిక సంఘం మండల కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గణేశ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ తెలిపారు. మండలాధ్యక్షుడిగా న్యాత నర్సయ్య, కార్యదర్శిగా మంత్రి వినిత్, ఉపాధ్యక్షులుగా వేముల శారద, లద్దూరి నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా మల్లేశం, రమేశ్, కోశాధికారిగా తాటకరి పూజ, నర్సవ్వను ఎన్నుకొన్నట్లు ప్రకటించారు.

21న హుండీల లెక్కింపు

సిరిసిల్ల టౌన్, మార్చి 13: సిరిసిల్ల పట్టణంలోని దేవాదాయ శాఖ పరిధిలోని పలు ఆలయాల హుండీ లెక్కింపు కార్యక్రమం ఈ నెల 21న నిర్వహిస్తున్నట్లు శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో మారుతీరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటలకు పోచమ్మ ఆలయం, 11.30 గంటలకు శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం, మధ్యాహ్నం 1:30 గంటలకు శ్రీ విశ్వనాథస్వామి ఆలయం హుండీల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల భక్తులు హుండీ లెక్కింపులో పాల్గొనాలని కోరారు.

నెహ్రూ యువ కేంద్రం ఆటల పోటీలు

వేములవాడ, మార్చి 13: జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువతకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 16, 17వ తేదీలలో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొని యువకుల వయసు 18 సంవత్సరాల నుంచి 30లోపు ఉండాలని తెలిపారు. ఇందులో వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, షాట్‌పుట్, రన్నింగ్ రేస్ తదితర ఆటలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో పాల్గొన్న క్రీడాకారులకు మొదటి బహుమతి సభ్యులకు వ్యక్తిగత పథకాలతోపాటు రెండో బహుమతి, సర్టిఫికెట్లను కూడా ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు గంగిపల్లి స్వామికుమార్ 81214 59893, పూసల సంపత్ 9515399531 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి సహాయం అందజేత

బోయినపల్లి, (వేములవాడ) మార్చి 13: మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ అనిల్ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. రూ.50 వేలు, క్వింటాల్ బియ్యం అందజేశారు. ఇక్కడ కాంగ్రెస్ కూస రవీందర్, డైరెక్టర్ సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్‌యాదవ్, సెస్ డైరెక్టర్ సుధాకర్, పార్టీ నాయకులు తదితరులున్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

వీర్నపల్లి, మార్చి13: మండలంలోని భూక్యాతండాలో ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 950 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 20లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. సీఐ మాట్లాడుతూ నాటుసారా తయారీ చేసినా, అమ్మినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుడుంబా తయారీదారులైన ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎల్లయ్యగౌడ్, సిబ్బంది ఉన్నారు.

పెద్ద చెరువు నీటి విడుదల ప్రయత్నాలు విఫలం

ముస్తాబాద్, మార్చ్ 13 : ఎగువ మానేరు చివరి ఆయకట్టు తెర్లుమద్ది గ్రామం వరకు సాగునీరందించాలని గ్రామస్తులు కలెక్టర్‌తోపాటు నీటిపారుదల శాఖ ఈఈకి పలుమార్లు విన్నవించగా కలెక్టర్ ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు చెరువు నీరును తూం ద్వారా బయటకు పంపించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. గురువారం మల్లన్నసాగర్ కాల్వ ద్వారా ముస్తాబాద్ పెద్ద చెరువుకు వస్తున్న నీటిని అగ్నిమాపక యంత్రాల ద్వారా బయటకు పంపేందుకు ప్రయత్నించారు. తూంలో పేరుక పోయిన మట్టి గతంలో వేసిన రాళ్లు, సిమెంట్ సంచులు తొలగించేందుకు యంత్రాల ద్వారా చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో అధికారులు వెనుదిరిగారు. ఎగువమానేరు నీటిని అందించాలని రైతులు కోరుతున్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ

కలెక్టరేట్, మార్చి 13 : జిల్లా నూతన ఎస్పీగా మహేశ్ బాబా సాహెబ్ గిటే బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కాల్వ నిర్మించి రైతులకు సాగునీరివ్వాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తీపిరెడ్డి తిరుపతిరెడ్డి

రైతులకు సంఘీభావం తెలుపుతున్న జిల్లా రైతు సంఘం నాయకులు

ఇల్లంతకుంట రూరల్, మార్చి 13: రైతులు రంగనాయకసాగర్ ఎల్ఎం6 కెనాల్ నిర్మాణం చేయాలంటూ 11 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తుండగా గురువారం జిల్లా రైతుసంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తీపిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడమే తప్ప వారికి ఏమాత్రం న్యాయం చేయడం లేదన్నారు. కిలోమీటర్ దూరం కాల్వ నిర్మాణం చేసి పంటలకు సాగునీళ్లివ్వని ప్రభుత్వం ఇక రైతులకు వేలాది కోట్లకు సంబంధించిన హామీలు ఎక్కడ నెరవేరుస్తుందన్నారు. రైతులు కాల్వ కోసం రిలే నిరాహార దీక్ష చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పట్టించుకోవడం లేదన్నారు. కాల్వ నిర్మాణం చేసేంత వరకు రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నారం నర్సయ్య, అమ్ముల అశోక్, బాలరాజు, శంకర్, మల్లయ్య, రాజేందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో యూత్ కాంగ్రెస్ నేతల లొల్లి !?

సిరిసిల్ల రూరల్, మార్చి 13: సిరిసిల్ల నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ నేతల లొల్లి చర్చనీయాంశమైంది. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ యూత్ నాయకుడి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లిన జిల్లా యూత్ నాయకుడిని, మరో యూత్ నాయకుడు తన పరిధిలోకి వచ్చే ముందు పర్మిషన్ తీసుకోవాలంటూ ఆ జిల్లా నాయకుడిపై వాగ్వాదానికి దిగాడు. నియోజకవర్గంలోకి ఎలా వస్తావ